తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
19 డిసెంబర్ 2025
పేజీలు : 13



## గ్రామాలాభివృద్ధిలో
# సర్పంచులది కీలక పాత్ర



- ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల సన్మాన సభలో మంత్రి వాకిటి శ్రీహరి
- మక్తల్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలుచుకోవడం పట్ల హర్షం






**మక్తల్, డిసెంబర్ 18 (జనంసాక్షి)** మక్తల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచ్ లను రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. మక్తల్ పట్టణం లోని ద్వారకా ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో గెలిచిన అభ్యర్థులను అభినందించారు. గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టే డబ్బుకు సంతకం చేసేది ఒకరు గవర్నర్ కాగా మరొకరు సర్పంచని మంత్రి అన్నారు. గ్రామ, రాష్ట్ర, దేశాభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర అని మంత్రి తెలిపారు. గ్రామంలో జరిగే అభివృద్ధిలో సర్పంచులకు గురుతర భాధ్యత ఉంటుందన్నారు. ఊరి ప్రజలకు సేవ చేసే అవకాశం దేవుడు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు. సర్పంచ్ పదవిని ఎవ్వరూ దుర్వినియోగం చేయొద్దని మంత్రి హితభోద చేశారు. వ్యక్తుల దగ్గర కోట్లు ఉంటే కాదని నోరు బాగుండాలన్నారు. నోరు బాగుంటే ఊరు బాగుంటుందని తెలిపారు. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకొని ఊరి ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఎవరూ అధైర్య పడవద్దని, రాబోవు రోజుల్లో ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భరోసానిచ్చారు. రాజకీయాల్లో ఎత్తు పల్లాలు ఉంటాయాని, వాటిని ఆదిగమించి ముందుకు సాగాలని హితవు పలికారు. మా కుటుంబం లో ఎవ్వరూ పదవుల కోసం పాకులాడే వ్యక్తులం కాదని మంత్రి శ్రీహరి స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుం దన్నారు. ఇప్పటికే మక్తల్ నియోజకవర్గం లో 1035 కోట్ల తో అభివృద్ధి పనులు చేశామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మిగతా 3లో..

# సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండ ఆపింది మీరే కదా కేటీఆర్ ?

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, డిసెంబర్ 18 (జనంసాక్షి) :** రాష్ట్రంలో సర్పంచులను చంపింది బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని, కమీషన్ల కక్కుర్తితో వేల కోట్ల రుపాయల ఇరిగేషన్ బిల్లులను చెల్లించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లులను చెల్లించకపోవడంతో అనేక మంది సర్పంచులు గుండెపోటుతో మరణించారని, కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారనే విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్పంచులను చంపింది మీరు కాదా కేటీఆర్ అని నిలదీశారు. పంచాయితీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గురువారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల ప్రచార సమయంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ సర్పంచులను చంపుతామని బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై అనిరుధ్ రెడ్డి స్పందిస్తూ సర్పంచులను చంపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాని దేనని కేటీఆర్ గుర్తించాలని కోరారు. సర్పంచులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఏళ్ల తరబడిగా చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టడం ద్వారా ఎంతో మంది సర్పంచుల చావుకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమైయిందని విమర్శించారు. సర్పంచుల మరణానికి కారణమైన కేటీఆర్ తనను విమర్శించడం సబబు కాదన్నారు. పాడి కౌశిక్ రెడ్డి ఆయన ఎన్నికల సమయంలో తనకు ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని వీడియో పెట్టి ప్రజల్ని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయడానికి బ్రాండ్ అంబాసిడర్ గా మారారని విమర్శించారు. కౌశిక్ రెడ్డిని ఆదర్శంగా తీసుకున్న బీఆర్ఎస్ నేతలు పంచాయితీ ఎన్నికల్లో కూడా తమకు ఓటు వేయకపోతే మిగతా 3లో..

# పేట జిల్లాలో రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌కు ఎంపీ డీకే అరుణ వినతి



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 18 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో రోడ్ల అనుసందానం రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పాలమూరు ఎంపి డికే అరుణ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఛాంబర్‌లో కలిసి విన్నవించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని నారాయణపేట జిల్లాలో వివిధ గ్రామాలలో కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి పనులకు సంబంధించి వినతి పత్రం అందజేసి, రోడ్ల కనెక్టివిటీ అభివృద్ధి పనుల ప్రాధాన్యాన్ని వివరించారు. వినతిపత్రం స్వీకరించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూల ంగా స్పందించారు. నారాయణపేట జిల్లా మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కనెక్టివిటీ లేని గ్రామాలను అనుసంధానం చేయుట కోసం పెండింగ్లో ఉన్న పనులకు ఆమోదం కోసం ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కొరకుకృషి చేయాలని కోరారు. నారాయణపేట జిల్లా పరిధిలో పీఎంజీఎస్వై-4 కింద 24 గ్రామ పంచాయతీలను గుర్తించి గతంలో ప్రతిపాదన సమర్పించడం జరిగిందనీ వివరించారు. వీటిలో 13 గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లకు ఇప్పటికే డీపీఆర్ల తయారీ కోసం ఎన్ఆర్ఐడీఏ ఆమోదించిందని ఎంపి తెలిపారు. మిగిలిన 11 గ్రామాలకు సంబంధించి మిగతా 3లో..



## నారాయణపేట జిల్లా ఇంచార్జీ కలెక్టర్‌గా సంచిత్ గంగ్వర్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 18(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఫుల్ అడిషనల్ చార్జి కలెక్టర్ గా సంచిత్ గంగ్వర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ నెల 17 నుంచి వచ్చే నెల 11 వరకు లాంగ్ లీవ్ పెట్టడంతో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతల ను స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ కు అప్పగిస్తూ సీ.ఎస్. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల జనవరి 11 వరకు జిల్లా ఇంచార్జీ కలెక్టర్‌గా సంచిత్ గంగ్వర్ బాధ్య తలు నిర్వర్తించనున్నారు.




# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతాం

- కార్పొరేట్లకు దోచిపెడుతున్న బీజేపీ
- పాలమూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన
- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 18(జనం సాక్షి):** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతామని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తెలంగాణ చౌరస్తా నుంచి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడానికి ప్రయత్నించగా కార్యాలయ సమీపంలో పోలీసులు భారీకెడ్లు ఏర్పాటు చేశారు. భారీకేడ్లు మిగతా 7లో..



# రైతు దినోత్సవ వేడుకలకు సీనియర్ సివిల్ జడ్జి సౌజన్యకు ఆహ్వానం

**సంగారెడ్డి, డిసెంబర్ 18 (జనం సాక్షి)**
ఈ నెల 23 జరిగే రైతు దినోత్సవం కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ సెక్రెటరీ బి సౌజన్యను ఆహ్వానించినట్లు మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ తెలిపారు. గురువారం సంగారెడ్డిలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. ఈనెల 23న సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు దినోత్సవానికి సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సమస్థ సెక్రెటరీ బి. సౌజన్య ను ఆహ్వానించడం జరిగిందన్నారు. న్యాయమూర్తిని ఆహ్వానించిన వారిలో రైతు నాయకులు వెంకట్రావు, సంగిశెట్టి, సంగన్న, శివ కుమార్, జలీల్, మల్లికార్జున్ శెట్టి, చంద్రశేఖర్ ఉన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్‌లను అభినందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**ఊర్కొండ డిసెంబర్ 18, (జనం సాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రషీద్,ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు,వార్డు సభ్యులు, సహదేవ్, అజహర్,లను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గురువారం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. గ్రామ పంచాయితీల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, ప్రకాష్ గుప్త, శ్రీనివాసులు,నాగోజీ,శేఖర్ రెడ్డి, సహదేవ్, అజహర్, ప్రవీణ్ రెడ్డి,అఖిల్, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వెడల్పు చేయాలని కమిషనర్‌కు వినతి

**నారాయణపేట డిసెంబర్ 18(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి కాలనీ వద్ద హైద్రాబాద్ రోడ్ లో ఉన్న డ్రైనేజీ నీ వెడల్పు చేసి ఇబ్బందులు తొలగించాలని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్ గురువారం మున్సిపల్ కమిషనర్ నర్శయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన డ్రైనేజీ వెడల్పు లేకపోవడం వల్ల చీన్న పైపులు ఉండడంతో వాటిలో ప్లాస్టిక్ కవర్లు, బాటి ళ్లు పేరుకు పోయి మురుగు నీరు జామ్ అవుతుందనీ దాంతో కాలనీ లని మురికి కాలువలో నీరు నిలిచిపోయి దోమల బెడదతో ప్రజలు అవస్థలు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే డ్రైనేజీ కాలువను వెడల్పు చేసి ఇబ్బందులు తొలగించాలని కోరారు.



# అత్నూర్ అర్చన పాటిల్ విజయంపై అందరి చూపు

**- హెూరా హెూరీగా సాగిన త్రిముఖ పోటీలో ఘన విజయం - జిల్లాలో చర్చనీయంగా స్వతంత్ర అభ్యర్థి విజయం**







**న్యాల్ కల్, డిసెంబర్ 18, (జనం సాక్షి) :**
సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, అత్నూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థి అర్చన పాటిల్ ఘన విజయం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. విజయం కోసం హెూరా హెూరీగా.. నువ్వా, నేనా అన్నట్లు సాగిన త్రిముఖ పోటీ ఎన్నికల్లో 87 ఓట్ల మెజారిటీతో అర్చన పాటిల్ సొంతమైంది.

**ఆత్నూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఓ ప్రత్యేకమే..!**

మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో అత్నూర్ గ్రామం ప్రత్యేకమైనది. రాజకీయ చతురత కలిగిన గ్రామం. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయంటే చాలు.. అధికార, విపక్ష పార్టీ శ్రేణులతో పాటు స్థానిక ప్రముఖులు, యువత చర్చించుకుని ఎన్నికలను ఏకగ్రీవం చేసుకోవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తుంటారు. ఎంపీటీసీ పరిధిలోని చినిగేపల్లి, ఆత్నూర్ గ్రామాలు ఉండగా.. సర్పంచ్ పదవి మాకు.. ఎంపీటీసీ పదవి మీకు అంటూ.. దీర్ఘకాలిక చర్చలు జరిపి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సర్వసాధారణం. ఐతే తాజాగా జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో.. త్రిముఖ పోటీ నెలకొంది. అధికార కాంగ్రెస్, విపక్ష బారాస, భాజపా పార్టీల మద్దతుతో.. ప్రతిభా పాటిల్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఒక్కసారిగా గ్రామంలో రాజకీయ ఉధృతి నెలకొనడంతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో రెబల్ అభ్యర్థిగా నీలోఫర్, స్వతంత్ర అభ్యర్థిగా అర్చన పాటిల్ సర్పంచ్ పదవి కోసం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లను దాఖలు చేసిన ఇరువురు అభ్యర్థులను విరమించేం దు కు శతవిధాల ప్రయత్నించిన ఫలితం దక్కక పోవడంతో ఎట్టకేలకు త్రిముఖ పోటీ నెలకొంది.

**స్వతంత్ర అభ్యర్థి 87 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం...**

ఈ నెల 17న జరిగిన పంచాయతీ ఫలితాల్లో అర్చన పాటిల్ 87 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గ్రామంలో 1374 ఓట్లకు గాను 1195 ఓట్ల మేరకు పోలింగ్ నమోదు అవ్వగా.. విజయం సాధించిన అభ్యర్థికి 541 ఓట్లను దక్కించుకున్నారు. అధికార కాంగ్రెస్, విపక్ష బారాస, భాజపా పార్టీల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన ప్రతిభ పాటిల్ కు 446 ఓట్లు, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో దిగిన నీలోఫర్ కు176 ఓట్లను దక్కించుకున్నారు. 30 చెల్లని ఓట్లు నమోదయ్యాయి. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు 280, మైనార్టీలు 390, మరాఠీలు 140, ఇతరులు 550కి పైగా ఓటర్లు ఉన్నారు. గ్రామంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు అర్చన పాటిల్ విజయంలో కీలక పాత్ర పోషించడం చర్చనీయాంశంగా మారింది.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు



**ఖిల్లా ఘనపురం, డిసెంబర్, 18, (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం ట్రాక్టర్ స్కూటీ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు అయినా సంఘటన బుధవారం ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు మాహమ్మద్ హుస్సేన్ పల్లి నుండి మండల కేంద్రానికి రాములు, సత్యన్నా, వారి స్కూటీపై వస్తున్న సమయంలో రోడ్డు కు ఒక మలుపు దగ్గర పొలం పనులు ముగించుకొని తన ట్రాక్టర్ పై తిరుపతయ్య తిరిగి గ్రామానికి ట్రాక్టర్ పై వస్తుండగా ట్రాక్టర్ వెనుక భాగంలో ఉన్న రోటవేటర్ స్కూటీకి బలంగా స్కూటీపై ఉన్న తగలడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి ఒకరికి కాలు విరిగిపోవడంతో ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి ఇరువురిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ ఆసుపత్రికి తరలించారు.

### సోనియా, రాహుల్‌పై అక్రమ కేసులు కొట్టివేత

# బీజేపీకి ఇది చెంపపెట్టు

- టీ పీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 18 (జనం సాక్షి)**
కుట్రలతో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయడం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. కేసులు కెట్టివేత బీజేపీ కి చెంప పెట్టులాంటిదని టీపీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ అన్నారు. గాంధీల కుటుంబాల చరిత్రను చెరిపేయడానికి బీజేపీ కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పై బీజేపీ కుట్ర రాజకీయాలను నిరసిస్తూ సంగారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ కొత్త బస్ స్టాండ్ వద్ద రాస్తా రోకో చేపట్టారు. బీజేపీ కుట్ర రాజకీయాలను ఎక్కడికక్కడ ఎండగడతామని హెచ్చరించారు. బీజేపీ ప్రభుత్వంలోని ప్రధానిమోదీ, అమిత్ షాలు కక్ష్య పూరితంగా సోనియాగాంధీ రాహుల్ గాంధీపై ఈడీ, సీబీఐలతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు వాడుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు, సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, షఫీ, నాగరాజ్, వెంకట్ రాజ్, ఆరిఫ్, బాబు, అరుణ్, మహేష్ లాల్, అర్జున్, నరేన్, కసిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే ఎన్నికలు ప్రశాంతం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 18(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతి యుత వాతావరణంలో ప్రజల సహకారంతో విజయవంతంగా ముగిశాయి అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్య నిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, నారాయణపేట జిల్లా సిబ్బందితోపాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా అందరి సమన్వయంతో విడతల వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. అందరినీ ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు




కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 06 చెక్‌పోస్టుల్లో వాహనాలను క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాలలో, రహదారులపై ప్రత్యేక పోలీసు టీములతో విస్తృతంగా తనిఖీలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.4.62, 500/- నగదు, 730 లీటర్ల విలువైన మద్యం దాని విలువ 4,11,685 రూపాయలు ఉంటుందని, ఇతర విలువైన వస్తువులు చీరలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పిడిఎస్ రైస్ మొత్తం 10,54,000/- రూపాయల విలువ గల వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు, గుట్కాలు 86,039/- వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి ఎలక్షన్, మద్యంకి సంబంధించి 88 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 1162 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమ యంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండ ఆపింది మీరే కదా కేటీఆర్ ?

తాము చచ్చిపోతామంటూ ప్రజలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి గెలవాలని ప్రయత్నించారని ఆరోపించారు. చచ్చిపోతామని బెదిరించిన వారు గెలిచి వస్తే అలాంటి వారికి నిధులు ఇవ్వకుండా చంపేస్తానని మాత్రమే తాను చెప్పానని స్పష్టం చేశారు. తాను సర్పంచులను కత్తితో పొడిచి చంపుతానని అనలేదు కదా? అని పేర్కొన్నారు.

**సర్పంచులు మంచి వారైతే ఎవరినైనా దగ్గరకు తీసుకుంటాం**

సర్పంచ్ ఏ పార్టీకి చెందిన వ్యక్తి అయిన మంచి వారైతే ఎవరినైనా తాము దగ్గరకు తీసుకుంటామని, కబ్జాలు చేసి ప్రజల్ని భయపెట్టాలని చూస్తే సహించబోమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. పంచాయితీ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులను గ్రామ ఇంచార్జీలుగా చేస్తామని, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ వారికి ప్రాముఖ్యత ఇస్తామని చెప్పారు. ఎమ్మెల్యే నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో వారికే ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 108 పంచాయితీల్లో కాంగ్రెస్ సర్పంచులు గెలిచారని, వారు కాకుండా గెలిచిన ఇతర సర్పంచుల్లో మరో 35 మంది దాకా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతామంటూ తమకు టచ్ లోకి వచ్చారని వెల్లడించారు. ప్రస్తుతం ఎస్డీఎఫ్ నిధులు వచ్చాయని, కొత్తగా గెలిచిన సర్పంచులు తమ ప్రమాణ స్వీకారం తర్వాత వచ్చి తమ గ్రామాల్లో తాము ఇచ్చిన హామీల మేరకు ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఇస్తే వాటిని మంజూరు చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్తులు ఇచ్చిన హామీలన్నీ తాను ఇచ్చిన హామీలుగానే భావిస్తానని, పంచాయితీ ఎన్నికలలో వివిధ హామీలను ఇచ్చిన వారు వాటిని నెరవేర్చుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసిన రాష్ట్రంలో బీఆర్ఎస్ 10 శాతం సర్పంచ్ స్థానాలను కూడా నేరుగా గెలుచుకోలేకపోయిందని ఎద్దేవా చేశారు. గత రెండేళ్లుగా ఎలాంటి భూకబ్జాలు జరగకుండా నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, ఈ ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయాలని ఎవరు చూసినా సహించబోనని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఆయా గ్రామాల్లో ఉండే ఇందిరమ్మ కమిటీ సిఫార్సుతోనే మంజూరు అవుతాయని, ఇందులో సర్పంచుల ప్రమేయం ఉండదని, ఇప్పటి వరకూ తాము నియోజకవర్గంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో 40 శాతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే వచ్చాయని, అర్హత ఉన్న వారి విషయంలో తాము రాజకీయ వివక్ష చూపలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, అశోక్ యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోప్లాపూర్ యాదయ్య, సయ్యద్ మీనాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం

**మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల, డిసెంబర్ 18 (జనంసాక్షి):** రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమేనని నమ్మి ప్రజలు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఈ విజయాన్ని అందించారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మాజీ మంత్రి నివాసంలో నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో గ్రామాలకు నిధులు ఇవ్వలేదని, బీఆర్ఎస్ హయంలో చేసిన అభివృద్ధి పనులు కొనసాగించడంలో విఫలమైందని ఆరోపించారు. గ్రామాలకు రావాల్సిన నిధులు ఎవ్వరు ఆపలేరని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లను కాంగ్రెస్‌లోకి రావాలని ప్రలోభాలకు గురి చేస్తున్నా, ఎవ్వరు వెళ్లడం లేదని వెల్లడించారు. కాంగ్రెస్ ఇండిపెండెంట్లను వారి ఖాతాలో వేసుకుంటుందని విమర్శించారు. నియోజకవర్గంలో గెలిచిన ఇండిపెండెంట్లకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు. కేసీఆర్ హయంలో గ్రామాల అభివృద్ధిని చూసి కేంద్ర సంస్థల అవార్డులు తెలంగాణకు వచ్చాయని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటాయని అయినప్పటికీ రాష్ట్రంలో నలభై శాతం సర్పంచ్ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని తెలిపారు. మొదటి విడత దెబ్బకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామ గ్రామాన తిరిగినా బీఆర్ఎస్ సర్పంచులే గెలుపొందారని, పోలీస్, పవర్, పైసలు వాడినా కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని, సర్పంచ్ ఎన్నికలకు సీఎం ప్రచారం చేసినా జనాలు పట్టించుకోలేదని, కాంగ్రెస్‌లోకి ఎవరిని రానివ్వనని తెలిపిన ఎమ్మెల్యే ఇప్పుడేమో ఎవరొస్తరా అని ఎదురుచూస్తున్నాడని విమర్శించారు. జడ్చర్లలో అధికార పార్టీ కంటే ఎక్కువ సీట్లు బిఆర్ఎస్ గెలిచిందన్నారు.

**గరీబ్ నవాజ్ సర్కార్ 815వ ఉర్స్ సందర్భంగా లక్ష్మారెడ్డి నివాసం నుంచి ఘిలాఫ్ ముబారక్ రవాణా**

హజ్రత్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ అజ్మేరీ (గరీబ్ నవాజ్ సర్కార్) 815వ ఉర్స్ షరీఫ్ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసం నుంచి భక్తిశ్రద్ధలతో ఘిలాఫ్ ముబారక్ను రవాణా చేశారు. మహ్మద్ సుల్తాన్ చిష్తీ మర్జాయి ప్రత్యేక దువా, ఫాతిహా పఠనం నిర్వహించారు. దేశ ప్రజలకు శాంతి, ఐక్యత, సుఖ సమృద్ధి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మహ్మద్ అలీ దానిష్, మురళి, తొలి ముడా డైరెక్టర్ శ్రీకాంత్, ఇంతియాజ్, అబ్దుల్ ముకీత్, ఖ్వాజా ఇమ్తియాజ్, అయూబ్, మహ్మూద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## గ్రామాలాభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర

నాయకత్వంలో మన మక్తల్ నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని మాటిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే దిశగా కార్యకర్తలు పనిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ సభకు భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణా రెడ్డి, మక్తల్, ఉట్కూర్, మాగనూర్, కృష్ణా, నర్వ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేట జిల్లాలో రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆమోదం పెండింగ్‌లో పెట్టిందని అన్నారు. మక్తల్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం,రోడ్ల కనెక్టివిటీ లేకపోవడం వల్ల ఆయా గ్రామాలలో నివసించే ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ప్రాంతం యొక్క సామా జిక, ఆర్థిక అభివృద్ధికి రోడ్ల కనెక్టివిటీ చాలా కీలకం అన్నారు. అందువల్ల మిగిలిన 11 గ్రామాలకు వీలైనంత త్వరగా ఎన్ఆర్ఐడీఏ ఆమోదం తెలపాల ని, మక్తల్ నియోజ కవర్గంలోని మొత్తం 24 గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లకు సంబంధించిన డిపిఆర్ తయారీని ప్రారంభించాలని, సంబంధిత అధికారు లను ఆదేశించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ఎంపీ డీకే అరుణ కోరారు.

## జాతీయ వేదికపై నడిగడ్డ బిడ్డకు గౌరవం




**గద్వాల టౌన్ డిసెంబర్18 జనంసాక్షి**

జోగులాంబ గద్వాల జిల్లా కు చెందిన సీనియర్ తైక్వాండో మాస్టర్ కరాటే శ్రీహరికి న్యూఢిల్లీలో నిర్వహించిన విజయ్ దివాస్ కార్యక్రమంలో ఇండియన్ రిటైర్డ్ ఆర్మీ సహకారంతో వెటరన్స్ ఇండియా స్పోర్ట్స్ వింగ్ ఆధ్వర్యంలో పెట్రోటిక్ స్పోర్ట్స్ అంబాసిడర్ అవార్డు తో అరుదైన గౌరవం జాతీయ స్థాయిలో అందుకున్నారు. క్రీడల ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని యువతలో నాటుతున్న మీ అంకితభావానికి లభించిన ఈ గౌరవం నడిగడ్డకే కాదు మొత్తం క్రీడా సమాజానికి వచ్చిన గుర్తింపు.ఈ సందర్భంగా కరాటే శ్రీహరికి నడిగడ్డ ప్రజలు,క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## గుడికి వంట సామాగ్రి అందజేత

**నారాయణపేట డిసెంబర్18 (జనం సాక్షి)**

పట్టణంలోని అశోక్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయానికి బహార్ పేట విధికి చెందిన పల్లెగిరి చిన్నమ్మ, మాన్య, గురువారం వంట పాత్రలు అందించారు. సుమారు రూ. 15 వేల విలువ గల పాత్రలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం చేసేందుకు వంట పాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కంబాలపూర్ సర్పంచ్

శ్రీరంగాపూర్ డిసెంబర్ 18 జనం సాక్షి

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామంలో మూడో విడతలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కంబాలాపూర్ పర్వత్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి సర్పంచ్ తోపాటు ఐదుగురు వార్డు మెంబర్లు టీఆర్ఎస్ ప్యానెల్ మిగతా ఐదు కాంగ్రెస్ పార్టీ ప్యానెల్ గెలవడం జరిగింది .స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసి వార్డు మెంబర్లు గెలిచిన వారిని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి నివాసంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ నర్య నాయక్, వార్డ్ మెంబర్లను శాలువతో పూలమాలతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ మండల రైతు బంధు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గౌడ నాయక్,మరియు మాజీ సర్పంచ్ లు బక్కయ్య, రాజ వర్ధన్ రెడ్డి, పి సుదర్శన్ రెడ్డి,కంబాలాపూర్ తాండ పదో వార్డు మాజీ నెంబర్ కాట్రావత్ గోపాల్ నాయక్, పార్టీనాయకులు రాజకుమార్,పెంటయ్య,మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు టీఆర్ఎస్ పార్టీలో పని చేసిన వారి అందరికీ టీఆర్ఎస్ నాయకులకు అభినందించడం జరిగినది. కంబాలాపూర్ గ్రామ సర్పంచ్ పి విజయ్ కుమార్ రెడ్డి కీ గ్రామ ప్రజలు ఓట్లు వేసి వేయించి గెలిపించిన ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## పొట్టకూటి కోసం వెళ్తుంటే పొట్టన పెట్టుకున్న రోడ్డు ప్రమాదం

రాజాపూర్, డిసెంబర్ 18(జనంసాక్షి) :

తిమ్మాజిపేట మండలం మసీదుకుంటా తాండాకు చెందిన పాత్లవత్ శ్రీను,తన భార్యా శారదను తన స్కూటీ పై మసీదుకుంటా తాండా నుండి రాజాపూర్‌కు కూలీ పనికోసం వస్తుండగా, ముదిరెడ్డి పల్లి చౌరస్తా దగ్గర వెనుక నుండి కంటైనర్ డ్రైవర్ సుబీన్ అతివేగంగా అజాగ్రత్తగా కంటైనర్ నడుపుకుంటూ స్కూటీ ని ఢీ కొట్టగా నా భార్య అక్కడికక్కడే మృతి చెందిందని కంటైనర్ డ్రైవర్ పై రాజాపూర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్సై శివానందం కేసు నమోదు చేసి విచారణ చెప్పినట్లు తెలిపారు.

## చర్చిలకు ఆర్థిక సహాయం

-జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని సుశిత

గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 18 (జనం సాక్షి) : క్రిస్మస్ పండుగ 2025 సందర్భంగా గద్వాల జిల్లాలోని గద్వాల నియోజకవర్గంలో గల 50 చర్చిలు,అలంపూర్ నియోజకవర్గంలోని 50 చర్చిలకు అందంగా అలంకరించుటకు వాటికి సున్నం, డెకరేషన్ కొరకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనున్నదని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుశిత ఒక ప్రకట నలో తెలిపారు. జిల్లాలో గల రిజిస్టర్ అయిన చర్చిలు కలిగిన వారు దరఖాస్తు చేసుకునుటకు చర్చి కమిటీ యొక్క లెటర్ హెడ్, చర్చి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,చర్చి కమిటీ వారి బ్యాంక్ అకౌంట్, చర్చి యొక్క ఫోటోలతో వారి యొక్క దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ 08, మొదటి అంతస్తు, జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఈనెల 20 వరకు సమర్పించాలని ఆమె తెలిపారు. ఇతర వివరములకు సెల్ నెంబర్ 7013032567ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## వీపనగండ్ల మండల పరిధిలో సర్పంచ్ విజేతలు వీరే

వీపనగండ్ల, డిసెంబర్ 19 (జనం సాక్షి)






వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలో వివిధ గ్రామాల్లో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో వీపనగండ్ల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మీసాల పర్వతమ్మ విజయం సాధించారు. బొల్లారం సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్, గోపల్ దిన్నె గ్రామంలో మల్ రెడ్డి కవిత సిపిఎం అభ్యర్థి, గోవర్ధనగిరి ముంత జ్యోతి బిఆర్ఎస్, కల్వరాల బత్తుల రాముడు కాంగ్రెస్, కొర్లకుంట పానుగంటి శ్రీదేవి బిఆర్ఎస్, నాగర్ల బండ తాండ గోపి కాంగ్రెస్, పుల్గర్ చర్ల బతుల బాలరాజు బిఆర్ఎస్, రంగవరం మీనిగ శివకుమార్ కాంగ్రెస్, సంపత్ రావు పల్లి వెంకటయ్య కాంగ్రెస్, సంగినేనిపల్లి పల్లె జయంతి బిఆర్ఎస్, తూముకుంట పలుస రామన్ గౌడ్ కాంగ్రెస్, వల్లభాపురం స్వరాజ్యలక్ష్మి బిఆర్ఎస్, వల్లభాపురం తాండ సభావాత్ శివమ్మ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించారు.

# ధాన్యం అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి బ్యూరో, డిసెంబర్ 18 జనంసాక్షి

కష్టపడి ధాన్యం పండించిన రైతులకు సకాలంలో డబ్బులు వారి ఖాతాలో జమ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణా భివృద్ధి శాఖ, జిల్లా సహకార సంఘం, సివిల్ సప్లై అధికారులతో వరి కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొన్నాము, ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావా ల్సి ఉంది, ఇప్పటి వరకు ఎంతమంది రైతుల ఖాతాల్లో డబ్బులు అయ్యాయనే వివరాలను సమీక్షించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1.87 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ కొనుగోలు చేసిన ధాన్యంలో ఇంకా దాదాపు 21 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్యాబ్ ఎంట్రీ పెండింగ్ లో ఉందని, మిల్లర్లు దించుకున్న ధాన్యానికి సంబంధించి వెంటనే రశీదు పొందా లని సూచించారు. మిల్లర్లు రశీదు ఇవ్వకపోవడం వల్ల ట్యాబ్ ఎంట్రీ కాకుండా రైతులకు డబ్బులు చెల్లించలేకపోతున్నామని తెలిపారు. మిల్లర్ల నుండి రశీదు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహ కులు కొనుగోలు తూకం చేసిన ధాన్యాన్ని తమకు ఇష్టం వచ్చిన మిల్లుకు పంపించడానికి వీలు లేదని, సివిల్ సప్లై అధికారి సూచించిన మిల్లుకు మాత్రమే ధాన్యం పంపించాలని చెప్పారు. అలా జరగని పక్షంలో అట్టి ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయవద్దని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్, డీఆర్డీఒ పిడి ఉమాదేవి, జిల్లా సహకార సంఘం అధికారి ఇందిరా, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి



వనపర్తి బ్యూరో, డిసెంబర్ 18 జనంసాక్షి

జిల్లాలోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. భూభారతి డేటా ప్రకారం ఆయా మండలాలు, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను సర్వే నెంబర్ల ఆధారంగా గుర్తించి డేటా అప్లోడ్ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఆలస్యం అయ్యిందని, వారం రోజుల్లో భూముల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఇంకా దాదాపు 5 వేల ఎకరాలు గుర్తించాల్సి ఉందని, అదేవిధంగా 7 వేల ఎకరాలు అసైన్డ్ భూములను గుర్తించాల్సి ఉందని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, హెచ్.హెచ్.ఒ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

- పశువైద్యాధికారిణి డాక్టర్ఉషా

మల్దకల్ డిసెంబర్ 18 (జనంసాక్షి)

మండలం పాల్వాయి గ్రామంలో గురువారంఉచిత గర్భకోశా వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20 పశువులకు చూలు పరీక్ష 15 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. అలాగే 15దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించటం జరిగింది. 200 గొర్రెలు మేకలకు వైద్యం అందించారు. పశు వైద్యాధికారిని డా. ఉషా, డా. వెంకట్రాజులు పాల్గొని చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మధు, గోపాలమిత్ర ఆంజనేయులు పాల్గొన్నగా,గ్రామీణ ప్రాంతాలలో నిర్వహి స్తున్న పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో పశువుల ఎదను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలి, ఏడాదికి ఒక పశువుకి ఒక దూడ వచ్చేలా చూసుకోవాలని, కృత్రిమ గర్భధారణ వల్ల గ్రామాలలో మేలు జాతి పశు సంపద పెరిగి తద్వారా తలసరి పాల ఉత్పత్తి పెరుగుతుందని డాక్టర్ ఉష సూచించారు.

# సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపు కృషికి సన్మానం

మల్దకల్ డిసెంబర్ 18 (జనంసాక్షి)



జోగులాంబగద్వాల జిల్లా కేంద్రంలోని డికె.బంగ్లాలో గురువారం మల్దకల్ మండలం పాల్వాయి గ్రామం నుండినూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్‌ను, వార్డు సభ్యులను గెలుపుకు కృషి చేసిన పాల్వాయి రాముడును, మద్దెల బండ గ్రామంనుండి వార్డు సభ్యులను బిజెపి జిల్లా యువనాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకటరాములు, అక్కలరమాదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికుమార్ ఎక్బోటే,శ్యామ్ రావ్,బలిగేరా శివారెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు,మండలం మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత మధుగౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,జిల్లా కార్యదర్శి మంజుల,మహిళ మోర్చా నాయకులు భారతి,భారతి,మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, శ్రీనివాసులు,బిజెపి నాయకులు సద్దలోనిపల్లి నరసింహులు,వీరేశ్ గౌడ్,ఖాజా,తిరుమల్,అశోక్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి బిజెపిని ఆదరించారు

## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ

## ఉట్కూర్ సర్పంచ్ కు ఘన సన్మానం



**నారాయణపేట డిసెంబర్ 18(జనం సాక్షి):** ఉట్కూర్ మండల కేంద్రం పంచాయితీనీ బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన ఎం.రేణుకభరత్ ను గురువారం రాష్ట్ర బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ ,జ్జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మదన్, నామాజీ, ఓబీసీ మోర్చ జిల్లా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ఎస్సీ మెర్చా జిల్లా అధ్య క్షుడు కృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే పల్లెల్లో ప్రగతి జరుగుతుందనీ నారాయణపేట జిల్లాలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి ముును పెన్నడూ లేనివిధంగా 49 మంది సర్పంచులను,2వందలకు పైగా వార్డు సభ్యులను గెలిపించారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దివాళా తీసిందని గ్రామాలకు నయా పైసా నిధులు ఇచ్చే అవకాశం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం,ప్రధాని ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి సడక్ యోజన,గ్రామీణ ఉపాధి హామీ పథకం,ఇంటింటికీ మెరుగు దొడ్లు,ఉచిత గ్యాస్ కనెక్షన్, స్వేచ్ఛ భారత్ పథకాల ద్వారానే పల్లెల్లో ప్రగతి జరుగుతుందనీ అన్నారు. ప్రజలు బిజెపిపై నమ్మకంతో బిజెపి అభ్యర్థులను ఆదరించారని అన్నారు. ఈ ప్రగతి కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో బిజెపి మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# గబ్బర్ సింగ్‌ను అభినందించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 18 జనంసాక్షి**

యూనియన్ బ్యాంక్‌లో క్లర్క్ ఉద్యోగం చేస్తూ వనపర్తి జిల్లాలోని యువతకు అగ్నివీర్ ఉద్యోగాల్లో ఎంపిక అయ్యే విధంగా ఉచిత శిక్షణ ఇస్తున్న మాజీ సైనికుడు గబ్బర్ సింగ్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు.

గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో గబ్బర్ సింగ్ తో పాటు అగ్నివీర్‌కు ఎంపిక అయిన 8 మంది యువకులను శాలువాతో సన్మానం చేసి అభినందించారు. అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపిక అయిన యువత ఇప్పటికే 6 నెలల శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన సైనికులను కలెక్టర్ అభినందించారు. గబ్బర్ సింగ్ ఆర్మీలో పని చేసి రిటైర్ అయిన తర్వాత పట్టణంలోని ఒక యూనియన్ బ్యాంక్ బ్రాంచి లో క్లర్క్ ఉద్యోగం చేస్తూ ప్రతి రోజు ఉదయం ఆసక్తి ఉన్న యువతకు సైన్యంలో చేరేందుకు ప్రోత్సహిస్తూ ఎంపికకు అవసరమైన శిక్షణను ఉచితంగా ఇస్తున్నారు. ఇప్పటి వరకు గబ్బర్ సింగ్ వద్ద శిక్షణ పొంది 110 మంది సైన్యంలో ఉద్యోగాలు పొందినట్లు కలెక్టర్ కు వివరిం చారు. ఇప్పటి వరకు 7 బ్యాచ్ లు నిర్వహించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సైతం తనవంతు సహకారం అందించి అటవీ శాఖకు సంబంధించిన ఇకో పార్క్ లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అవకాశం కల్పించడంపై ధన్యవాదాలు తెలిపారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్.డి.యం సాయి, అగ్నివీర్ కు ఎంపికైన యువకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో ?

**- గద్వాల ప్రజలు అయోమయం**

**- బాసు హనుమంతు నాయుడు**



**గద్వాల టౌన్ డిసెంబర్18 జనంసాక్షి**

గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో ఏం మాట్లాడుతున్నారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఈ సందర్భంలో ఆయన మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పార్టీ మారలేదు బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సెప్టెంబర్ నెలలో కేటీఆర్ గద్వాల పర్య టనకు వచ్చిన సందర్భంలో సభకు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు.జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఫోటో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టుకొని గ్రామాల లో ప్రచారం చేసి,గెలిచిన సర్పంచులను కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థు లు అంటున్నారని నేడు నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను అని ఎమ్మెల్యే నిమిషానికి ఓ మాట మారుస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటే పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు,సభలకు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు తెలియకపోవడంతో నియోజకవర్గ ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. సాంకేతికతను అడ్డుపెట్టుకుని వారిని తాత్కాలికంగా కాపాడినా ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,మోనేష్, శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,తిమ్మప్ప గౌడ్,జాంపల్లి భరత్ సింహారెడ్డి, అంజి,రజినీబాబు,గంగాధర్, గోవర్ధన్,చిన్న యాదవ్, రాజు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అభయుడి దేవాలయ టెండర్ల నిర్వహణ పూర్తి

**ఊర్కొండ, డిసెంబర్18, (జనం సాక్షి)** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బాతి ఆంజనేయస్వామి దేవాలయ టెండర్లను సంవత్సర కాలవ్యవధికి దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్స్పెక్టర్ విణదరి, ఆలయ ఛైర్మెన్ సత్యనారాయణ రెడ్డి, ఆలయ ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో సత్య చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ టెండర్లు జనవరి1, 2026 నుండి డిసెంబర్ 31 ,2026 కాల వ్యవధి ఉంటుందని టెండర్ల నిర్వహణలో కొబ్బరికాయల టెండర్ 15 లక్షల 5 వేల రూపాయలు,లడ్డు పులిహోర ప్రసాదం 18, లక్షల 71 వేల రూపాయలకు రెండిటిని శేరి వెంకటయ్య దక్కించుకున్నారని, పూజ సామాగ్రి టెండర్ 12 లక్షల 11 వేల రూపాయలకు కొండ యాదగిరి, తలనీలాలు టెండర్ 2లక్షల 40 వేల రూపాయలకు కొండ సాయికిరణ్, కొబ్బరి చిప్పలు టెండర్ 3లక్షల 5వేల 116 రూపాయలకు భగావత్ సురేష్ దక్కించుకున్నారని దేవాలయ టెండర్లు మొత్తం 51లక్షల, 32వేల, 116 రూపాయలు అని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు టెండర్ దారులు, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నీలిపల్లి,మల్దకల్ ఉపసర్పంచ్ ఎన్నికలు పూర్తి



**మల్దకల్ డిసెంబర్ 18 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీలిపల్లి,మల్దకల్ గ్రామాల్లోవాయిదా పడిన ఉపసర్పంచ్ ఎన్నికలు గురువారం గ్రామా లలో ఎన్నికల అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయ లలో నిర్వహించారు. మల్దకల్ మేజర్ గ్రామపంచాయతీ మూడో వార్డు గెలిచిన గడ్డమీది సత్యమ్మ ను ఉప సర్పంచ్ గా ఎన్నిక కాగా,నీలిపల్లి ఉప సర్పంచ్ గా ఆరో వార్డు గెలిచినఅడ్డాకుల పెద్ద తిమ్మప్పను ఎన్ను కున్నారు. ఎన్నికల అధికారులు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మల్దకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో హాజరు కాగా నీలిపల్లిలో సూపరెడ్డెంట్ పెద్ద నరసన్న హాజరై ఎన్నిక నిర్వహించారు. ఉలిగేపల్లి ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కు లు తిరుపతయ్య, సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పెద్దోడి రామకృష్ణ,తోపాటు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 18 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీన ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఎస్ఎస్సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ విద్యార్హత ఉండాలని అన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం గద్వాల, ఐజ, కర్నూలు, మహబూబ్ నగర్ లోని పుష్కల్ ఆగ్రోటిక్ లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, పి.ఎం.కె.కె, ఎస్.బి.ఐ వంటి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగంసద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి కోరారు.



# మధుమేహం వ్యాధిగ్రస్తులకు రెటినోపతి వైద్య పరీక్షలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 18 జనంసాక్షి**

మధుమేహం వ్యాధిగ్రస్తులకు చేపట్టిన రెటినోపతి వైద్య పరీక్షల కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో వనపర్తి జిల్లాలో చేపట్టిన రెటినోపతి వైద్య పరీక్షల కార్యక్రమం తీరుతెన్నులపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించిన దాదాపు 19500 మంది మధు మేహం వ్యాధిగ్రస్తులకు భవిష్యత్తులో రేటినోపతి వ్యాధి వల్ల దృష్టి కోల్పోకుండా ముందుగానే గుర్తించి వైద్యం అందించే ఉద్దేశ్యంతో నవంబర్ మాసంలో గ్రామాలకు వెళ్లి మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినోపతి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇది వంద పనిదినల్లో లక్ష్యం పూర్తి చేయాల్సి ఉందని, ఇప్పటి వరకు 2238 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 175 మందికి రేటినోపతి లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వీరిలో 9 మందికి డయాబెటిక్ రేటినోపతి లక్షణాలు తీవ్రంగా ఉండటాన్ని గుర్తించి మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ లోని సరోజినీ కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. రోగులకు హైదరాబాద్ వెళ్ళడానికి ఇబ్బందులు కలుగుతున్నందున నాగర్ కర్నూల్ జిల్లాలోని తూడుకుర్తి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రితో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఇకనుండి గుర్తించిన రేటినోపతి రోగులను తూడుకుర్తి ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు చేసేందుకు వైద్యులు వచ్చినప్పుడు మధుమేహం వ్యాధి ఉన్న ప్రతి ఒక్కరూ రేటినోపతి కంటి వైద్య పరీక్ష చేయించుకునే విధంగా ఆశా, ఎ.ఎన్.యం.లకు బాధ్యత కల్పించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రియాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో చిరు వ్యాపారుల బతుకులు ప్రశ్నార్థకం ?

**గద్వాల టౌన్ డిసెంబర్18 జనంసాక్షి**

గద్వాల పట్టణం భీంనగర్ నందు శ్రీ సంతాన వేణుగోపాల్ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటా నిర్వహించే చిన్న జాతర ఈ సంవత్సరం విషాద వాతావరణంలో కొన సాగుతోంది. దశాబ్ద కాలం నుండి ఆనవాయితీగా జాతరలో చిరు అంగళ్లు వేసుకుని జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలను బిల్డింగ్ ఓనర్లు అడ్డుకోవడంతో వారి బతుకులు ప్రశ్నార్థకంగా మారాయి.జాతర రోజుల్లో చిరు అంగళ్లే తమ కుటుంబాలకు ఆదాయ వనరుగా మారుతాయని,అదే నమ్మకంతో ఏడాదంతా ఎదురుచూస్తామని వ్యాపారులు కన్నీటి పర్యంతమవుతున్నారు. నేడు అక్కడ అంగళ్లు వేసుకోనివ్వకుండా బిల్డింగ్ ఓనర్లు అడ్డుకోవడం వారిని వేడుకున్నా కనికరం చూపకపోవడంతో చిరు వ్యాపారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

బిల్డింగ్ ఓనర్ల దౌర్జన్యాలతో లబోదిబోమంటున్న చిరు వ్యాపారులు



పది రోజుల పాటు సాగే జాతరను శాశ్వతంగా నిలిపివేయాల న్నట్టుగా కుట్రలు పన్నడం సిగ్గుచేటని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దేవుడి ఉత్సవాల్లో పేదల జీవనాధారాన్ని తొక్కి వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని చిరు అంగళ్లకు న్యాయం చేయాలని,జాతర పరంపర కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

# జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు

## పిఆర్‌టియుటిఎస్

**నారాయణపేట డిసెంబర్ 18 (జనం సాక్షి):**

జిల్లా శాఖ పక్షాన నారాయణపేట జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ను వారి చాంబర్లో కలిసి మొక్కను అందజేసి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.



అదేవిధంగా జిల్లాలో మూడు విడుత లుగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించినందుకు కృతజ్ఞ తలు తెలియజేశారు. అదేవిధంగా వరుసగా ఉన్న ఎన్నికల దృష్ట్యా సంఘం ప్రాతినిధ్యమును గౌరవించి వివిధ దశలలో పాల్గొన్న ఎన్నికల సిబ్బ ందికి ఆన్ డ్యూటీ సౌకర్యము కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఎన్నడు లేనంతగా జిల్లాలో చలిగాలుల తీవ్రత అధికంగా ఉన్నందువలన పాఠశాలల పని వేళలను ఉద యము 9:30 గంటల నుండి నాలుగున్నర గంటల వరకు నిర్వహిం చేలా సమయసారని మార్చాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించిన ఉపాధ్యా యులను సహకరించిన ఉపాధ్యాయ సంఘాలను అభినందించారు. అదేవిధంగా పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఎనిమిది గంటలకు కాకుండా ఎనిమిదిన్నర గంటలకు నిర్వహించేలా చూడాలని కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి నారాయణ పేట మండల అధ్యక్షులు ఏం రఘువీర్ ప్రధాన కార్యదర్శి ఎం జనార్ధన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్‌లో కారు జోరు ..

## బిఆర్ఎస్ మద్దతుదారులు హేమలత కృష్ణారెడ్డి విజయం



**పెబ్బేరు డిసెంబర్ 18 (జనం సాక్షి)**

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గెలుపోటములు సహజం. కానీ పెబ్బేరు మండలంలోని 44వ జాతీయ రహదారిపై గల రంగాపూర్ సర్పంచ్ ఎన్నికలు రసవతారంగా కొనసాగాయి. నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారం కొనసాగినప్పటికీ గెలుపు బిఆర్ఎస్ పార్టీ ఎన్ ,హేమలత కృష్ణారెడ్డికి వరించింది. కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రారెడ్డి గ్రామంలో విస్తృతంగా ప్రచారాన్ని తనదైన శైలిలో కొనసాగించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ప్రచారం చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. జనం నాడి ని రామచంద్రారెడ్డి అందుకోలేకపోయారు.

గ్రామంలో సామాజికవేతగా గుర్తింపు పొందిన ఎన్ కృష్ణారెడ్డి ప్రజల సంపూర్ణ మద్దతు కూడగట్టారు. ఒక దిశలో గెలుపు సుసాధ్యం అనుకున్నప్పటికీ సాధ్యంగా మార్చారు. ఆ దిశలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ కృష్ణారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపి ప్రచారాన్ని ఆర్భాటం లేకుండా మద్దతు తెలిపారు. 243 ఓట్ల తేడాతో గెలుపొంది ప్రగాఢారణ పొందారు. గ్రామానికి ఎంతో సేవలు అందించిన ఎన్ కృష్ణారెడ్డి (ఎన్‌కేఆర్) సర్పంచ్ కావాలన్నా చిరకాల కోరికను తన సతీమణి హేమలత కృష్ణారెడ్డి తో నెరవేర్చుకున్నారు.

# గ్రామాల్లో బలంగా కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచులు
- కాంగ్రెస్ పార్టీ తరపున రెబల్ గా నిలబడిన వ్యక్తుల ఓట్లు ఎక్కువగా ఉన్నాయి
- పదేళ్లు పాలించిన బిఅరెస్ పాలనలో సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారు
- కాంగ్రెస్ పాలనలో నేడు సుస్థిర అభివృద్ధి కొనసాగుతోంది
- విజయం సాధించిన సర్పంచ్లను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను, సన్మానించి అభినందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో డిసెంబర్18 జనంసాక్షి**

గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ప్రస్తుతం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నిరూపణ అయిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం నంది హిల్స్‌లోని తన నివాస కార్యాలయంలో పెబ్బేరు, శ్రీరంగాపురం, అడ్డాకుల మండలాల్లో 3 వ విడతలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్లను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను, ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన నీచ రాజకీయాలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన సర్పంచులను వార్డు సభ్యులను పెద్ద ఎత్తున గెలిపించారని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ ఎత్తున గెలిచారని, మరోపక్క కాంగ్రెస్ పార్టీ తరపున స్వతంత్రులుగా నిలిచిన అభ్యర్థులకు సైతం అధిక మొత్తంలో ఓట్లు పోలయ్యాయని ఈ ప్రకారంగా చూసుకుంటే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు పేర్కొన్నారు.గత పదేళ్ల బిఅరెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని గ్రామాభివృద్ధికి పాటుబడిన సర్పంచులు ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.

నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సన్న బియ్యం పంపిణీ, విద్యార్థులకు ఉన్నత విద్య, వసతి గృహాల్లో మెరుగైన భోజన వసతులు, మెరుగైన వైద్య సదుపాయం,



ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షలు చేయడం, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, భూమిలేని నిరుపేదలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందివ్వడం, రుణమాఫీ, లాంటి అనేక పథకాలు చేపట్టి గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని చెప్పారు. ప్రస్తుతం విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామంలోని ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించేలా పనిచేయాలని ప్రతి ఒక్కరికి తాను ఎల్లవేళలా అందు బాటులో ఉండే గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంచాయతీల నిర్వీర్యం

## - పతనం అంచులో ప్రభుత్వం - మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి





**వనపర్తి బ్యూరో డిసెంబర్ 18 జనంసాక్షి**

సకాలములో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోవడం ప్రభుత్వ అసమర్థత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయినాయని ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని, కానీ ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండా,కె.సి.ఆర్ బొమ్మ, స్థానిక నాయకులు కనిపిస్తే చాలు ప్రజలు గుండెలకు హత్తుకున్నారని దీన్ని బట్టి ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న అసంతృప్తి ప్రస్ఫుటం అయిందని స్పష్టం చేశారు.బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తుంటే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమౌతుందని అందుకే బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగించింది అని అన్నారు. అధికార పార్టీ ఎన్ని అరా చకా లకు, దౌర్జన్యాలకు,ప్రలోభాలకు, మాయమాటలకు పాల్పడిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని బి.ఆర్.ఎస్ ఎక్కడుంది పార్టీని బొంద పెట్టినం అన్నవాళ్ళకు ఈ విజయం చెంపపెట్టులాంటుందని ఘాటుగా విమర్శించారు.ఈ విజయం రేవంత్ అహంకారానికి గుణపాఠం అని ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు శు భాకాంక్షలు,ధన్యవాదాలు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

**సర్పంచు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మూడవ విడత సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన, విజేతలు 12మందికి ,మల్దకల్ మండలం నాగర్ దొడ్డి సర్పంచి నాగర్ దొడ్డి వెంకటేశ్వరమ్మ సత్తెన్న ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో వీరోచితంగా పోరాడి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము పటేల్.జనార్ధన్ రెడ్డి,జార్జ్,కిరణ్, యేసుపూ,మోహన్ గౌడ్,హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాజపా కార్యాలయం ముట్టడి అనైతికం

**- అధికార పార్టీ అశాంతికి ఆజ్యం పోస్తుంది**
**- శాంతి భద్రతలకు విఘాతం**
**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపణ**



**వనపర్తి బ్యూరో డిసెంబర్18 జనంసాక్షి**

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీతో పాటు రాహుల్ గాంధీ పై నమోదైన హెరాల్డ్ కేసు ఢిల్లీ హైకోర్టు కొట్టేసినంత మాత్రాన వనపర్తి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు క్రమశిక్షణ కలిగిన నాయకుడు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ బిజెపి కార్యాలయం ముట్టడించడం ఎంతవరకు సమంజసం అని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపించారు. గురువారం వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయాన్ని ముట్టడిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే మెగా రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి తో పాటు మరికొంతమంది కార్యకర్తలు ఒక్కసారిగా బిజెపి కార్యాలయం వైపు దూసుకొని పోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత గల ప్రభుత్వమే ఈ విధంగా కార్యాలయాలపై ముట్టడించడం నిరసన తెలపడం రాజ్యాంగానికి చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసు న్యాయస్థానంలో కొట్టివేస్తే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎందుకు బిజెపి కార్యాలయాల ముందు ఎందుకు నిరసన తెలుపుతుందని దానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల చుట్టూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తే ఆ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకుంటారని ఆయన ప్రశ్నించారు. మీ కార్యాలయాలు ముట్టడిస్తే ఒక న్యాయం ఇతరుల పార్టీ కార్యాలయాలు ముట్టడిస్తే మరొక్క న్యాయం ఇది కాంగ్రెస్ పార్టీకి తగునా! అంటూ ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన కేసు ఇప్పుడు కొట్టివేసినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ సంకలు సంకలు గుద్దుకుంటుందని ఆయన ఎద్దేవ చేశారు. న్యాయస్థానంలో సరైన సాక్షాలు లేనప్పుడు ఏ కేసు కొట్టివేయడం సర్వసాధారణం అయినప్పటికీ దాని కాంగ్రెస్ పార్టీ ఆర్భాటం హంగామా సృష్టించడం భావ్యం కాదని అన్నారు. వనపర్తిలో బిజెపి కార్యాలయం ముట్టడి తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి అనైతిక చర్యలకు ఏ పార్టీ కూడా మద్దతు తెలుపవద్దని ప్రతి ఒక్కరు దీని ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతాం

దాటి కాంగ్రెస్ నాయకులు వెళ్లడానికి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం మీడియాతో డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. ప్రతిపక్షాలను భయభ్రాంతులకు చేయడానికి ఈడీ, సీబీఐలను ఇష్టానుసారంగా వాడుకుంటున్నదని విమర్శించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గట్టిగా ప్రస్తావిస్తున్న కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్గాంధీపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ అనేది కేవలం జర్నలిజంకు సంబంధించినదని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పట్ల బీజేపీ అవలంభిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. దేశంలో బీజేపీని భూస్థాపితం చేసేవరకు పోరాడుతామని హెచ్చరించారు. నిరసనలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్, మిథున్ రెడ్డి, సీజే బెనహర్, అజ్మత్ అలీ, బెక్కరి మధుసూదన్ రెడ్డి ఫయాజ్, ఆవేజ్, రాములు యాదవ్, నాగరాజు, ప్రవీణ్ కుమార్ తో పాటు జిల్లాలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నూతనంగా గెలుపొందిన పంచాయతీల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ డిసెంబర్ 18 ( జనం సాక్షి ) :**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన సిమ్ముల హంసమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామ ర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను, సీనియర్ నాయకులు మట్ట నాగేశ్వర్ గౌడ్, కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, వార్డు నెంబర్ పురుషోత్తం చారి,ముదిగొండ రమేష్, వెంకటేష్ , మారేపల్లి శ్రీను, రంగనాథం, కాంగ్రెస్ యువ నాయకులు బడక రామకృష్ణ, గంగాపురం శేఖర్, గంగాపురం మల్లేష్, రేవెల్లి రాజు, మట్ట భరత్ గౌడ్ ,ఎండి బాబా, ఎండి సమీర్, మట్ట మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చారకొండ సర్పంచ్‌ని సన్మానించిన రజక నాయకులు



**చారకొండ, డిసెంబర్18(జనంసాక్షి)**

చారకొండ మండల నూతన సర్పంచిగా ఎన్నికైన గుండె విజేందర్ గౌడ్ ను మరియు ఉప సర్పంచ్ గా ఎన్నికైన కీసరి మల్లేష్ ను చారకొండ రజక ఆధ్వర్యంలో సంఘం ఆధ్వర్యంలో గురువారం శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించి, అభివృద్ధి కార్యక్రమాలను చేపడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, పగడాల యాదయ్య, పగడాల పాపయ్య, పగడాల సురేష్ బాబు, శంకర్, జగదీష్, నందం,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## చారకొండ మండలంలో కొత్త సర్పంచులు వీరే...

**చారకొండ** : మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలకు ఎన్నికైన వివిధ కొత్త సర్పంచుల వివరాలు....


చారకొండ మండలం కేంద్రానికి గుండె విజేందర్ గౌడ్,
తన్నీరు శిరీష ( శాంతి గూడెం )
లక్ష్మణ్ నాయక్( అగ్రహారం తండా )
గాజుల అనుష( జూపల్లి )
పరుశరాములు ( గోకారం)
పార్వతమ్మ( తిమ్మాయిపల్లి )
రామస్వామి( శిరసన గండ్ల )
జ్యోతి( రామచంద్రాపురం )
వి. బోడి ( గైరాన్ తండా)
సహదేవ్( తుర్కలపల్లి )
లక్ష్మి (సారబండ తండా)
రాత్లావత్ అమీనా (జేపల్లి )
శంకర్ ( చంద్రాయన్ పల్లి )
రవికుమార్ నాయక్ ( కమల్ పూర్ )
సురేష్ నాయక్( శేరి అప్పా రెడ్డి పల్లి )
ఎర్రవెల్లి గ్రామంలో ఎన్నికలను బహిష్కరించారు.



# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కుట్ర చేస్తున్న మోడీ

- స్కీమ్‌ను మార్చడమంటే పేదల పొట్ట కొట్టడమే
- కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 18(జనం సాక్షి):** పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మండిపడ్డారు.స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు.పార్టీ పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలెక్టరేట్ ఎదట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటున్నదని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ–జీరామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే రోహిత్ రావు తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీ ర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రా లపైమోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు.

**చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత..**

భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్(విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు, శ్రీనివాస్ చౌదరి, సాన సత్యనారాయణ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం గౌడ్,తొడుపునూరి శివరామ కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్,లింగం,సరాఫ్ యాదగిరి,ప్రభాకర్, నాగరాజు హరిత, అశ్విని, గోదల జ్యోతి, తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, శంకర్,బెండేల రమేష్ పాల్గొన్నారు.



## ఎర్రవల్లి రిలే నిరాహార దీక్షలకు గోకారం సర్పంచ్ పరుశరాములు మద్దతు

**చారకొండ, డిసెంబర్ 18( జనంసాక్షి )** చారకొండ మండలంలోని ఎర్రబెల్లి గ్రామస్తులు నిరాహార దీక్షలను గోకారం తాజా సర్పంచ్ పంజుగుల పరుశరాములు,వార్డు సభ్యులు ,చంద్రయన్ పల్లి మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, గోకారం యువ కులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గోకారం సర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ... ఎర్రవల్లి గ్రామస్తులు చేస్తున్న పోరాటం న్యాయమైనదనీ అన్నారు.మీకు న్యాయం జరిగే వరకూ మేము మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు,ఎర్రవల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్‌కి ఘనంగా సన్మానం

**- వెల్దండ ఏఎన్ఎం ఆశా వర్కర్లు**



**వెల్దండ డిసెంబర్ 18 ( జనంసాక్షి ) :** ఇటీవల కాలంలో జరిగిన స్థానిక ఎలక్షన్లో వెల్దండ గ్రామపంచాయతీకి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ను తన స్వగృహంలో కలసి వెల్దండ ఏఎన్ఎం జహంగీర్ బి ఆశావర్కర్లు మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ ఏఎన్ఎం జహంగీర్ బి, ఆశా వర్కర్లు యాదమ్మ, అనురాధ,పద్మ, సుజాత, అనిత, బాలమని పాల్గొన్నారు.

## మూడు గ్రామాల ఉప సర్పంచ్‌ల ఎంపిక

**చిన్నశంకరంపేట డిసెంబర్ 18(జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్లో భాగంగా రెండో విడత మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో ఈనెల 14న గ్రామ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. మండలంలో 31 గ్రామాలు ఉండగా 28 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. సూరారం మదూర్ చిన్న శంకరంపేట గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించలేదు. కాగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి గురువారం మూడు గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించగా సూరారం మూడో వార్డుకు గెలుపొందిన రణబోయిన మల్లేశం ఉపసర్పంచిగా, అలాగే మదూర్ గ్రామ ఉప సర్పంచ్ గా నాలుగో వాడు గెలుపొందిన నీ రుడి కర్రే పద్మ, ఉప సర్పంచ్ గా, అలాగే చిన్న శంకరం పేట గ్రామపంచాయతీ మూడో వార్డు మెంబర్ ఏమ భాను ప్రసాద్ ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. వీరు అధికారికంగా 22వ తేదీన ప్రమాణస్వీకారం చేస్తున్నారు. అని అన్నారు.





## జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి

**- ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష**

**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:** హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎల్కతుర్తి%–%హుస్నాబాద్ మీదుగా సిద్దిపేట వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల పురోగతిపై అధికారులను ఆయన ఆరా తీశారు. జాతీయ రహదారి పనులు ఆలస్యం కావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా రహదారి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే హుస్నాబాద్%–%సిద్దిపేట మార్గంలో పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జీలు, కల్వర్టుల నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతతో పాటు గడువులోపు పూర్తి చేయాలని, నిర్లక్ష్యం సహించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో హుస్నాబాద్ విద్యార్థినికి బ్రాంజ్ మెడల్

**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:** 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్–19 బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో హుస్నాబాద్ బాలికల జూనియర్ కళాశాలలో సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ సువర్ణ సాహితి బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు వెంకట్ రెడ్డి స్పోర్ట్స్ అకాడమీ, ఓల్డ్ ఆల్వాల్, సికింద్రాబాద్‌లో నిర్వహించబడగా, ప్రతిభావంతమైన ఆటతీరుతో సువర్ణ సాహితి ఈ ఘనతను సాధించింది. ఈ విజయంతో ఆమె లిలిజనవరి 2026లో ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి. లలిత తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా మెరుగైన ప్రదర్శన చేసి రాష్ట్రానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రిన్సిపాల్ వి. లలిత గారు, కళాశాల అధ్యాపక బృందం, అలాగే పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ విద్యార్థినీ సువర్ణ సాహితిని హృదయపూర్వకంగా అభినందించారు.

# 22 నుండి లలిత పరమేశ్వరి దేవాలయంలో ఆయత చండీయాగం

**దేవి ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ**

**తూప్రాన్ డిసెంబర్ 18( జనం సాక్షి):**
ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు మండలంలోని వెంకటాపూర్ శివారులో గల లలితా పరమేశ్వరి దేవాలయం వద్ద సహస్ర యాగ భూషణం సాహస యజ్ఞ స్వరాటు స్వరాటు సహస్ర చండీయాగ శిరోమణి స్వర్ణ కంకణ గండ పెండిర సత్కార గ్రహీత శ్రీ లలితా పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపకులు సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు తేదీ వరకు శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర సహకార పూర్వక ఆయత చండీయాగ మహోత్సవం నిర్వహించనున్నట్లు దేవీ ఉపాసకులు సహస్రాధిక చండీయాగ నివాళులు దళిత సేవా సమితి వ్యవస్థాపకులు సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు 108 హోమగుండం లతో హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు 22న 22న మంగళ తురవము విఘ్నేశ్వర పూజ అఖండ దీపారాధన కలిసే స్థాపన అగ్నిమదినం కుండ స్థాపన ఏకాదశి రుద్రాభిషేకం స్థాపిత దేవతహమనం శ్రీ లక్ష్మీ రుద్ర చండీ రుద్ర యాగములు స్థాపిత జీవిత హవనం చండీ హోమం ప్రదోష పూజ రాజోపచారములు మంగళహారతులు మంత్రపుష్పము తీర్థ ప్రసాదం వినియోగం ఇరుముడి 24 25 26 తేదీలలో హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు.







సమస్త మానవాళికి అన్ని విధములైన శ్రేయస్సులు కలగాలని ఆకాంక్షిస్తూ "కలౌ చండీ వినాయకౌ"అని శాస్త్ర వచనం అంటే కలియుగంలో పిలిచిన వెంటనే పలికేదైవాలైన అమ్మవారిని, గణపతిని పూజించడం శ్రేష్టం అని ప్రశస్తి.అలాంటి సర్వ శ్రేష్టమైన చండీ యాగం చేయించుకోవడం చాలా గొప్ప విషయం.అలాంటి చండీయాగాలను లోక కల్యాణం కోసం 30 సంవత్సరాలుగా నిరాఘాటంగా నిర్వహించి శతచండీ, సహస్ర చండీ యాగాలు నిర్వహించి,1300 చండీయాగాలు పూర్తి చేసి ఇప్పుడు అనితరసాధ్యమైన, అత్యంత శక్తివంతమై, ప్రభావవంతమై,కోరిన కోర్కెలు తీర్చే, అన్ని సమస్యలకూ పరిష్కారం చూపేదై,సర్వగ్రహ,శత్రు,రోగ,భయ పీడా పరిహారము చూపేదైన అయుత చండీమహాయాగాన్ని డిసెంబర్ 22 నుంచి 26 వరకు వెంకటాపురం(తూప్రాన్)లోకొలువైన తపోశక్తితో నిర్మించిన పవిత్ర సిద్ధ క్షేత్రం లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో నిర్వహించ నున్నట్టన్నట్లు తెలిపారు అయుతచండీమహాయాగం (అయుతము అంటే పదివేలు) లో పాల్గొంటే పదివేల (10,000) చండీయాగాలు నిర్వహించిన ఫలితం వస్తుంది.ఇందులో నిర్ణీత సంఖ్యలో భక్తులకు అవకాశం కల్పించాలని సంకల్పము కావున మీరు సహకారమందించి ఈ సత్క్రతు నిర్వహణకు సహాయ సహకారాలందించి పదివేల చండీ యాగాలు చేసిన ఫలితాన్ని పొంది అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఎమ్.ఎస్.అగర్వాల్ కంపెనీ ప్రమాదంలో మరో కార్మికుడు మృతి

**తూప్రాన్ డిసెంబర్ -18( జనం సాక్షి):**
మనోహరాబాద్ మండలం రంగాయపల్లి ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో మంగళవారం జరిగిన బాయిలర్ బట్టి పేలుడులో ఒక వ్యక్తి అక్కడికక్కడే చనిపోగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో కార్మికుడు అర్ధరాత్రి మృతి చెందాడు.అయితే అతను బీహార్ రాష్ట్రానికి చెందిన రాజేష్ పాండేగా గుర్తించారు.కాగా మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నాడు.ఎంఎస్ అగర్వాల్ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరుకోవడంతో కంపెనీ యజమాని పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గ్రామస్తులు, సిపిఎం నాయకులు కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. బట్టి పేలుడు లో ఇద్దరు చనిపోవడంతో మిగతా కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాణాలకు గ్యారెంటీ ఇవ్వాలంటూ అధికారులను కోరుతున్నారు.



# వీధికుక్కల దాడిలో ఆపరేటర్ కు తీవ్ర గాయాలు

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 18 :**
వీధి కుక్కల దాడిలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న యాదగిరి అనే వ్యక్తిపై పిచ్చికుక్కలు పైశాచికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే గమనించిన స్థాని కులు హుటాహుటిన చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స నిర్వహించారు. సబ్ స్టేషన్ లో గతంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి పదవి విరమణ పొందడంతో అటెండర్ పోస్టు మంజూరు చేయ కపోవడంతో రాత్రింబవళ్లు ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి అటెండర్ పోస్టులు భర్తీ చేసి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తుల కోసం ప్రత్యేక శిబిరం

**- డిసెంబర్ 20న సంగారెడ్డిలో ఉమ్మడి శిబిరం**

**- లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ (ఎల్ ఎండి)**

**సంగారెడ్డి, డిసెంబర్18 ( జనం సాక్షి)**
క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు "మీ డబ్బు - మీ హక్కు" అనే ఇతివృత్తంతో మూడు నెలల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ (ఎల్ ఎం డి) తెలిపారు. జాతీయ స్థాయి కార్యక్రమాన్ని గౌరవ కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4న గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో ప్రారంభించారని, ఇది 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకోని పొదుపు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆర్థిక హక్కులను కాపాడాలనే ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు కలిసి ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తున్నాయని వివరించారు.
తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా జిల్లా స్థాయిలో ఈ శిబిరాలు నిర్వహించబడుతున్నాయని, అందులో భాగంగా డిసెంబర్ 20న సంగారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోనిఆడిటోరియంలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తుల నిజమైన యజమానులు ఈ శిబిరానికి హాజరై సంబంధిత బ్యాంకు శాఖలు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు, స్టాక్ బ్రోకరేజీ సంస్థలు లేదా ఆన్‌లైన్ స్టాక్ బ్రోకర్లను సంప్రదించి తమ ఆస్తులను పొందవచ్చని సూచించారు. అలాగే, బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలను ఆర్‌బీఐ నిర్వహిస్తున్న "ఉద్గమ్" వెబ్‌సైట (https://udgam.rbi.org.in) ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ హక్కైన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందాలని విజ్ఞప్తి చేశారు.

# స.హ. చట్టాన్ని పట్టించుకోని అధికారులు

**మున్సిపల్, ఎక్సైజ్ సిఐలపై ఫిర్యాదు : భారతీయ కిసాన్ సంఘ్**

**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:**
సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలు అడిగిన సమాచారాన్ని నిర్ణీత గడువులో ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉన్నప్పటికీ, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్, హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐలు ఆ చట్టాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం, ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, తమ విధివిధానాలను తెలుసుకునేందుకు 27-11-2025 తేదీన సమాచార హక్కు చట్టం ప్రకారం మున్సిపల్ కమిషనర్‌కి, హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐకి అధికారికంగా సమాచారం కోరడం జరిగిందన్నారు. అయితే చట్టప్రకారం వీలైనంత త్వరగా ఇవ్వాల్సిన సమాచారాన్ని 20 రోజులు గడిచినా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఇండ్ల నిర్మాణ అనుమతులు ఏ నిబంధనల ప్రకారం ఇస్తున్నారు, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి, వాటికి హౌస్ నంబర్లు ఎలా మంజూరు అవుతున్నాయి, అలాగే హుస్నాబాద్ మెయిన్ రోడ్డులో వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్సులు ఇచ్చేటప్పుడు సెట్‌బ్యాక్, పార్కింగ్ వంటి నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలపై సమాచారం కోరినా ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు సమాధానం ఇవ్వలేదన్నారు. అదేవిధంగా ఎక్సైజ్ కార్యాలయంలో వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు పాటించాల్సిన నిబంధనలు ఏ ప్రభుత్వ జీవోల ప్రకారం అమలవుతున్నాయి, హుస్నాబాద్‌లో ఆ నిబంధనల ప్రకారమే అనుమతులు ఇచ్చారా అనే వివరాలు కోరినప్పటికీ, ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం ఇవ్వలేదని తెలిపారు.




ఇది 20 లేదా 30 సంవత్సరాల క్రితం జరిగిన అంశాల గురించి కాకుండా, ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలపై మాత్రమే సమాచారం కోరినప్పటికీ అధికారులు స్పందించకపోవడం సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. సమాచారాన్ని తెలుగులో, లిఖితపూర్వకంగా ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ సీఐలపై జిల్లా కలెక్టర్, హైదరాబాద్ మున్సిపల్ డైరెక్టర్‌తో పాటు సమాచార హక్కు చట్టం కోర్టుకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వెంటనే ఈ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అవసరమైతే జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమాచార హక్కు కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

# విజయవంతంగా గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ

**ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు**

**ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, అభినందనలు.**

**రాష్ట్రంలో 89.37 పోలింగ్ శాతంతో 5వ స్థానం మెదక్**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 18 (జనం సాక్షి ):** పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులకు, ఎన్నికల విధులలో పాల్గొను ఉపాధ్యాయులకు పోలింగ్ సిబ్బందికి, పోలీస్ శాఖకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అభినందనలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

జిల్లాలో నిర్వహించిన రెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని అన్నారు. జిల్లాలో మొత్తం మూడు దశల్లో జరిగిన పోలింగ్ ను కలుపుకొని 89.37%. ప్రజలు పోలింగ్లో పెద్ద ఎత్తున పాల్గొని జిల్లాను రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలపడం గర్వించదగ్గ అంశం అని అన్నారు విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న



జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 22వ తేదీన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకరా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.



# హన్మంత్ రావుకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు

**శివ్వంపేట డిసెంబర్ 18 జనంసాక్షి:** సర్పంచ్‌గా కల్లూరి హనుమంతరావు భారీ మెజార్టీతో గెలుపొందడం ఎంతో సంతోషదాయకమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. శివ్వంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ నాయకులు కల్లూరి హన్మంత్ రావు కు మొత్తం 397 ఓట్లు రాగా, తమ సమీప అభ్యర్థి పై 373 ఓట్ల మొజార్టీతో గెలుపొందారు. తాను సర్పంచ్ గా గెలుపొందడం తో గురువారం గోమారం లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి నీ మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నూతనంగా గెలుపొందిన సర్పంచ్ హన్మంత్ రావు తో పాటు ఎదుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత హన్మంత్ రావు ను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించారు. జిల్లా లో హన్మంత్ రావు కు బంపర్ మొజార్టీతో విజయం సాధించడం పై హన్మంత్ రావు ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఉప సర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ లు కల్లూరి వెంకటేష్, సునందా రెడ్డి, 1వ వార్డు సభ్యులు గా గోషికే సాయిలు, 2.పుల్గం నవ్య మహిపాల్ రెడ్డి, 3. యాదిరెడ్డి ( ఉప సర్పంచ్), 4. కల్లూరి సత్యకళ కృష్ణా, 5. బాలకుంద్ జనార్దన్, 6. పైనం నర్సింలు, 7. భూ రెడ్డి పద్మ ప్రభాకర్ రెడ్డి, 8. కల్లూరి సహాదేవ్ లతో పాటు నాయకులు మర్రి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాయికోడ్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ రాధా తుకారం**

**రాయికోడు, డిసెంబర్ 18,(జనం సాక్షి)** మండల కేంద్రమైన రాయికోడు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ శ్రీమతి బాలమోల రాధా తుకారం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ ఆందోలు నియోజకవర్గంలోనే తనను



అత్యధిక భారీ మెజార్టీ అయిన 1359 ఓట్ల తో గెలిపించిన రాయికోడ్ గ్రామ ప్రజల సహకారం మరువలేనిది అన్నారు.తనకు ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, ప్రజాప్రతినిధులు ప్రజల సహకారంతో రాయికోడు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయనున్నట్లు ఆమె చెప్పారు.

# రేషన్ కార్డుదారులందరికీ ఈ కేవైసీ తప్పనిసరి

**- జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 18 (జనం సాక్షి):** జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం ఎన్ ఎఫ్ ఎస్ ఏ కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ కేవైసీ ప్రక్రియ తప్పనిసరిగా అమలు చేయబడుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుదారులు తమ ఈ కేవైసీ పూర్తి చేయకపోతే ఈపాస్ యంత్రం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం సాధ్యం కాదని అన్నారు. అయినప్పటికీ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 205 కొంతమంది లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేయకపోవడంగమనించబడింది. జిల్లాలోని అన్ని రేషన్ కార్డుదారులు వెంటనే తమ సమీపంలోని రేషన్ షాపు్క వెళ్లి ఇకేవైసీ ప్రక్రియను పూర్తి చేయవలసిందిగాసూచించడమైనది. అని తెలిపారు.అలాగే జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు మీ యొక్క రేషన్ షాప్ ను తెరిచి ఉంచి తమ పరిధిలోని రేషన్ కార్డుదారులందరి పీకేవైసీను 100 శాతం పూర్తిచేయించి, వారికి పూర్తి అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడమైనది. ఈకేవైసీ పూర్తయిన రేషన్ కార్డులకు మాత్రమే రేషన్ సరుకులు పంపిణీ చేయబడతాయి. కావున ఈ కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డులకు రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేయబడుతుంది అని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి చేయడంలో లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత రేషన్ షాపో్ల సహాయం అందించబడుతుందని తెలిపారు.



# పద్మశాలి సంఘం అధ్యక్షునిగా అర్షనపల్లి సత్యనారాయణ ఏక గ్రీవ ఎన్నిక

**కోహెడ డిసెంబర్ 18 ( జనంసాక్షి ):-** మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా అర్షనపల్లి సత్యనారాయణ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం ఉపాధ్యక్షుడిగా పాము బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా అర్షనపల్లి రాజు, కోశాధికారిగా వెల్ది రాజేశం, కార్యవర్గ సభ్యులుగా వెల్ది కనకయ్య రాజారాం,అర్షనపల్లి ముని, పులి మురళి, వెల్ది బాలయ్య, వెల్ది నరసయ్య, ఎనగంటి కనకయ్య, గోలి శ్రీనివాస్, మూర బాలయ్య, పాము రాజేశం, అర్షణపల్లి భూపతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న కుల బాంధవులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికకు సహకరించిన కుల బాంధవులందరికీ అందరికీ పేరు, పేరు న కృతజ్ఞతలు తెలిపారు.

# బలపరిచి గెలిచిన సర్పంచ్‌లకు బీఆర్ఎస్ అండ

**అయిలేని మల్లికార్జున రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి**



**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:** పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్‌లకు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించి నియోజకవర్గంలో పార్టీకి బలమైన పట్టును కల్పించారని పేర్కొన్నారు.కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అభ్యర్థులను గెలిపించకపోతే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వం, గ్రామాలకు నిధులు రానివ్వం అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలు ఆ బెదిరింపులకు లొంగకుండా బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసంతో సర్పంచ్‌లను గెలిపించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ గారి హయాంలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకువచ్చి గణనీయమైన అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, బీఆర్ఎస్ పార్టీ పాలనలో గ్రామాలకు కేటాయించిన నిధులకన్నా ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి చేసి చూపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్‌లను ఇబ్బందులకు గురి చేస్తూ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, గ్రామాల అభివృద్ధి కోసం పోరాటాలు చేస్తామని అయిలేని మల్లికార్జున రెడ్డి హెచ్చరించారు.

# మనస్తాపంతో పొలం వద్దకు వెళ్లి

**పాపన్నపేట, డిసెంబర్ 18 (జనంసాక్షి) :** చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మెదక్ జిల్లా కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. గ్రామానికి చెందిన బైకనీ శ్రీనివాస్ (38) ప్రైవేటు డ్రైవర్ గా పని



చేసేవాడు. కొన్ని నెలల క్రితం జరిగిన ఓ ప్రమాదంలో కాలు విరిగి ఇంటి వద్దే ఉంటున్నాడు. అప్పటి నుండి ఏ పని చేయలేక పోతున్నానని తరచూ ఇంట్లో బాధపడుతు ఉండేవాడు. మనస్తాపంతో అతను జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో నుంచి పొలం వద్దకు వెళ్లాడు. పురుగు మందు సేవించి అవస్థ పడుతుండగా స్థానికులు గమనించి చికిత్స కోసం మెదక్ జిల్లా ఆసుపత్రి కీ తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య ఎలీషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# కొల్చారం మండలంలో సత్తా చాటిన బీఆర్ఎస్











**మెదక్, డిసెంబర్ 18 (జనం సాక్షి):**
కొల్చారం మండలంలో సర్పంచ్ స్థానాల్లో బీఆర్ఎస్ సత్తాచాటింది. మండలంలో 21 పంచాయతీలకు గాను మూడు ఏక గ్రీవం అయ్యాయి. మిగిలిన 18 పంచాయతీ లకు ఎన్నికలు జరిగాయి. రెండు ఏకగ్రీవ పంచాయతీలను కలిపి మండలంలో బీఆర్ఎస్ 13 పంచాయతీలు కైవసం చేసుకోగా, కాంగ్రెస్ ఒక ఏకగ్రీవ పంచాయతీతో కలిపి 5 స్థానా లకు పరిమితమైంది.

రెండు చోట్ల బీజేపీ గెలువగా, 1 స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలు పొందారు. చిన్న ఘనాపూర్ - చందాపురం మధుసూదన్– – కాంగ్రెస్, నైన్ జలాల్పూర్– దేవి సింగ్– కాంగ్రెస్ కొల్చారయి దేవన్న గారి శేఖర్ - కాంగ్రెస్ అప్పాజీపల్లి– గజినీ వెంకట్ గౌడ్ – కాంగ్రెస్, పోతిరెడ్డిపల్లి– వజ్జల లతాశ్రీ - కాంగ్రెస్( ఏకగ్రీవం) తుక్కాపూర్ – దొడ్ల ఆంజనేయులు– బిఆర్ఎస్ వెంకటాపూర్ – కన్నెబోయిన సుజాత - బిఆర్ఎస్ సీతారాం తండా - కమ్లి మోహన్ సింగ్ – బి ఆర్ఎస్ యనగండ్ల– కోరబోయిన లక్ష్మి పెంటయ్య బిఆర్ఎస్, కోనాపూర్– మోత్కూ నిర్మల మల్లేష్– బి ఆర్ఎస్ అంసాన్పల్లి కన్నెబోయిన గీత రమేష్ - బిఆర్ఎస్ కొంగోడు– దుబ్బ గళ్ళ స్వామి– బి ఆర్ ఎస్ రంగంపేట– అడిగే స్వర్ణలత - బిఆర్ఎస్ పైతర - యాబన్నగారి రవితేజ రెడ్డి– బి ఆర్ఎస్ సంగాయిపేటు పుర్రె కాంతమ్మ ప్రభాకర్ - బి ఆర్ఎస్ వసురామ్ తండా - లంబాడి వినోద్ నాయక్– బిఆర్ఎస్ (ఏకగ్రీవం) ఏటిగడ్డ మాందాపూర్ - పేరోళ్ల విమలమ్మ– బిఆర్ఎస్ (ఏకగ్రీవం), వరిగుంతయ పుట్లగళ్ల యోహాను– బి ఆర్ ఎస్ కిష్టాపూర్– స్వప్న సాదుల - బిజెపి పోతంశెట్టిపల్లి - పాతూరి దయాకర్ గౌడ్ - బిజెపి రాంపూర్– నెల్లి రాజు– స్వతంత్ర అభ్యర్థి

## శివ్వంపేట మండల సర్పంచ్‌లు వీరే

**శివ్వంపేట డిసెంబర్ 18 జనంసాక్షి :**



1. అల్లీపూర్ చింతకాయల కుమార్ (బీజేపీ)
2.భీమ్లాతండా, కేతావత్ లక్ష్మి (కాంగ్రెస్),
3.బిజిలీపూర్ కుక్కల పెంటమ్మ, (బీఆర్ఎస్)
4.భిక్యాతండా, నేతావత్ విజయ్ (బీఆర్ఎస్),
5.భోజ్యాతండా బానోత్ కవిత (స్వతంత్ర), 6.చండి, గైనిభైటి ప్రవీణ్ (బీఆర్ఎస్),
7.చెన్నాపూర్ ఆకుల కొమరయ్య (బీఆర్ఎస్),
8.చిన్నగొట్టిముక్ల సింగాయపల్లి నారాయణరావు (బీఆర్ఎస్) 9.దంతాన్ పల్లి గజేంద్రుల మమత (కాంగ్రెస్), 10. దొంతి మౌనిక (కాంగ్రెస్) 11. గుండ్లపల్లి పెంజర్ల మమత (స్వతంత్ర) 12. కోంతాన్ పల్లి చింతల విజయ (కాంగ్రెస్) 13.కొత్తపేట లింగరబోయిన రాములు (బీఆర్ఎస్) 14. లచ్చిరెడ్డి గూడెం ఆలేటి ఉమాదేవి (కాంగ్రెస్) 15.లింగోజిగూడ బాసంపల్లి అమృత (బీఆర్ఎస్) 16 మల్లుపల్లితండా, నరేష్ ఏకగ్రీవం (బీఆర్ఎస్) 17.మగ్దుంపూర్ సోము కృష్ణవేణి (బీఆర్ఎస్) 18.నవాబుపేట , అశోక్ రెడ్డి (బీఆర్ఎస్) 19. పాంబండ నాయిని సమత, (కాంగ్రెస్) 20. పెద్దగొట్టిముక్ల మోకాళ్ల నవీన్ (కాంగ్రెస్) 21. పిల్లుట్ల బుర్ర మురలీగౌడ్ (కాంగ్రెస్) 22. పోతులభోగుడ కొల్చల్మే పుష్ప (కాంగ్రెస్)
23.రత్నాపూర్ కండేగారి ఆంజనేయులు (కాంగ్రెస్)
24.రెడ్యాతండా బానోత్ వినోద్ (కాంగ్రెస్)
25.రూప్లాతండా మాలోత్ కిషన్ (కాంగ్రెస్)
26.సీతారాంతండా కాట్రోత్ సహదేవ్ (బీఆర్ఎస్) శభాష్ పల్లి అయ్యగారి యాదగిరి (కాంగ్రెస్)
28. గోమారం కుమ్మరి హైమావతి (కాంగ్రెస్) 29. శివ్వంపేట రాజీపేట వెంకటేశ్వర్ (బీఆర్ఎస్)
30.సికింద్లాపూర్ దొంతిరెడ్డి అరుణరెడ్డి (కాంగ్రెస్)
31.తాళ్లపల్లితండా ధనావత్ లక్ష్మి (కాంగ్రెస్) 32. తిమ్మాపూర్ గునంగారి రాజు (బీఆర్ఎస్)
33.టిక్యాదేవమ్మగూడెం లున్సా వత్ తేజస్విని (బీఆర్ఎస్)
34. ఉసిరికపల్లి మర్రి సుజాత (బీఆర్ఎస్)
35.ఏదుల్లాపూర్ కల్లూరి హనుమంతరావు (బీఆర్ఎస్)
36. గూడూర్ బ్యాగరి నర్సయ్య (బీఆర్ఎస్)
37.గంగాయిపల్లి రావేల్లి సాయులు (ఇండిపెండెంట్).

# రూ.101 కోట్లతో గంగ కత్వ కాలువ ఆధునీకరణ

**రూ.9.15 కోట్లు సంగారెడ్డి మండలంలో 18 చెరువుల మరమ్మత్తులు**
**కంది మండలం లో 15 చెరువులకు రూ.8.07 కోట్లు**
**ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**జగ్గారెడ్డి సమక్షం లో సెక్రటేరయట్ లో జరిగిన రివ్యూ సమావేశం**



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 18( జనం సాక్షి)**
సదాశివపేట మండల పరిధిలోని గంగకత్వ కాలువకు రూ. 15 కిలో మీటర్ల పొడవునా రూ.101 కోట్లతో ఆధునీకరణకు నీటిపారుదల, సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సుముకుత వ్యక్తం చేశారు. గురువారం జగ్గారెడ్డి సమక్షంలో సెక్రటేరయట్‌లో జరిగిన రివ్యూ సమావేశంలో అధికారులను ఆదేశించిన నీటిపారుదల, సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రూ.101 కోట్లతో గంగ కత్వ కాలువ ఆధునీకరణ తో పాటు సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో చెరువులకు మరమ్మత్తులు, చెక్ డ్యాం ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు.

ఆధునీకరణ పనుల వివరాలు ........
15 కిలో మీటర్ల మేర గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు 37 కోట్లు,
సదాశివ పేట మండలం లో 30 చెరువుల మరమ్మత్తులకు 10.72 కోట్లు
సంగారెడ్డి మండలంలో 18 చెరువుల మరమ్మత్తులకు రూ.9.15 కోట్లు
కంది మండలం లో 15 చెరువులకు రూ.8.07 కోట్లు
కొండాపూర్ మండలం లో 4 చెరువులకు రూ.4.16 కోట్లు
సదాశివ పేట మండలం లోని నంది వాగు, గంగ కత్వ వాగుపై చెక్ డ్యాం ల నిర్మాణం కోసం రూ. 32 కోట్లు

నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ.....
నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ.....
జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల చౌరవ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో బీజం పడింది. గురువారం సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమక్షం లో నీటి పారుదల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖా ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. గంగ కత్వ కాలువ ఆధునీకరణ పనులతో పాటు, సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లోని 80 చెరువులకు మరమ్మత్తులు, చెక్ డ్యాం ల నిర్మాణానికి మూడు రోజుల లో ప్రతిపాదనలు సిద్దం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గంగకత్వ కాలువ ఆధునీకరణ పూర్తయితే సంగారెడ్డి నియోజకవర్గం లో 33 చెరువులకు నీరందండం తో పాటు, 1500 ఎకరాల ఆయకట్టు కు సాగు నీరు అందించవచ్చని ఈ సందర్భంగా మంత్రి కి జగ్గారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సి అమ్జాద్ హుస్సేన్, ఎస్.ఈ శ్రీనివాస్, డీ ఈ బాలగనేశ్ లు పాల్గొన్నారు.



## తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సంతోష్ రెడ్డి

**తూప్రాన్ డిసెంబర్ 18( జనం సాక్షి):::**
తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మండలంలోని ఇస్లాంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఫోరమ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప అధ్యక్షురాలిగా కిష్టాపూర్ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా గణపురం సర్పంచ్ సబ్బని వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎనిమిది మంది సర్పంచులు మరియు ముఖ్యఅతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా ,,మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ మాజీ నందల శ్రీనివాస్, చిన్న నాగరాజుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోడి ప్యాక నారాయణ గుప్తా, జిన్న భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు..

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 18 :**



సిద్దిపేటజనగామ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం సాయంత్రం చేర్యాల పట్టణ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..
చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన ప్రశాంత్(35) తన ద్విచక్ర వాహనం పై జనగామ వైపు వెళ్తుండగా అదే సమయంలో నంగునూరు మండలం దరపల్లి గ్రామానికి చెందిన బాల్ రెడ్డి (55), రజిత(45) దంపతులు తమ ద్విచక్ర వాహనం పై చేర్యాల వైపుకు వస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది నవీన్ యాదవ్, లక్ష్మణ్ ల సహాయంతో క్షతగాత్రులను చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్‌కు భగవద్గీత శ్లోక తాత్పర్యముల గ్రంథం అందజేత

**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:**



హైదరాబాద్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్‌కి జి. హేమావతి రెడ్డి భగవద్గీత శ్లోక తాత్పర్యముల గ్రంథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జి. హేమావతి రెడ్డి మాట్లాడుతూ నేటి యువత సన్మార్గంలో పయనించాలని, భగవద్గీతలోని శ్లోకాలు, వాటి తాత్పర్యాలను తెలుసుకొని జీవితంలో ఆచరించాలని సూచించారు. భగవద్గీతలోని ఆత్మజ్ఞానం, అనుభవాలు మన జీవితానికి దిశానిర్దేశం చేస్తాయని, వాటిని అనుసరించడం ద్వారా ఎన్నో సమస్యలను ఎదుర్కొనే శక్తి లభిస్తుందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి, ఆచరించడం అవసరమని పేర్కొన్నారు. వాడవాడలా భగవద్గీత ఆధ్యాత్మిక చింతన విస్తరించాలని, గ్రామాల్లో భగవద్గీత ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జీవితంలో కష్టసుఖాలను సమభావంతో స్వీకరించాలనే సందేశాన్ని భగవద్గీత బోధిస్తుందని వివరించారు.
ఈ సందర్భంగా భగవద్గీత శ్లోక తాత్పర్యముల గ్రంథాన్ని బహుకరించిన జి. హేమావతి రెడ్డి గారికి ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 18 (జనం సాక్షి):**
ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం %�α% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు. ప్రజలకు సూచిస్తూ%ొ%చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు దారితీసే నిజమైన మార్గమాని పేర్కొన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అదే విధంగా జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు విధులు నిర్వర్తించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలనుకునే వారు సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

## విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించాలి

**- చదువుతోపాటు విద్యార్థినులకు క్రీడలు కూడా ముఖ్యమే**

**- హెూప్ న్యూరో కార్డియాటిక్ డాక్టర్ కృష్ణమూర్తి**




**సంగారెడ్డి, డిసెంబర్ 18( జనం సాక్షి) :**
విద్యార్థినులు క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించాలని సంగారెడ్డి హెూప్ న్యూరో కార్డియాటిక్ ఆస్పత్రి డాక్టర్ కృష్ణమూర్తి విద్యార్థులకు సూచించారు. గురువారం సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ లోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ( టి జి ఎస్ ఆర్ ఇ ఐ ఎస్ ) లో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి డాక్టర్ కృష్ణమూర్తి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ జిల్లాస్థాయిలో కాకుండా రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆగండించారు. నిత్యజీవితంలో అమ్మాయిలకు క్రీడలు, ఫిట్నెస్ అత్యంత అవసరమని అన్నారు. క్రీడలు మానసికల్లాసం, దేహదారుధ్యం కోసం దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు.

## ఉమ్మాపూర్ గుట్టలను కాపాడాలి : భారతీయ కిసాన్ సంఘ్

**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:** ప్రకృతి ప్రసాదించిన గుట్టలను, అటవీ ప్రాంతాలను, వన్యప్రాణులను రక్షించే దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న గుట్టలతో పాటు రెవెన్యూ పరిధిలోని గుట్టలను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారు పర్యటించడం హర్షణీయమే అయినప్పటికీ, ప్రజలతో నేరుగా సమస్యలను తెలుసుకున్నారా అనే సందేహం ఉందన్నారు. మున్సిపాలిటీ అధికారులు మంత్రిగారు వచ్చినప్పుడే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. సమస్యల వలయంలో చిక్కుకున్న హుస్నాబాద్ మున్సిపాలిటీకి చిత్తశుద్ధితో పరిష్కారాలు కావాలంటే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు.
వన్యప్రాణులకు రక్షణ కల్పిస్తూ దట్టమైన అడవులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా ఉమ్మాపూర్ గుట్టలను పరిశీలించాలని, దీనికి సంబంధించిన వీడియోలను కూడా ఇప్పటికే విడుదల చేశామని తెలిపారు.ప్రకృతిని విచ్ఛిన్నం చేసే విధంగా గుట్టలను తొలగించడం సరికాదని, ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసమో మిగిలిన కొద్దిపాటి గుట్టలను కూడా నాశనం చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగడంతో పాటు, ఫారెస్ట్ మరియు రెవెన్యూ శాఖల అధికారుల నిర్లక్ష్యంపై ప్రజావాజ్యంలో ఫిర్యాదు చేస్తామని కవ్వ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు.




## హుస్నాబాద్ మహిళా సంఘాలకు రూ.1.84 కోట్ల రుణాల మంజూరు

**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ మహిళా సంఘాలకు రూ. 1 కోటి 84 లక్షల రుణాలను మంజూరు చేశారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో పాటు, మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ గారి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మెప్మాకు చెందిన 13 మహిళా సంఘాలకు సంబంధించిన రుణ మంజూరు పత్రాలను హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యూకో బ్యాంక్ హుస్నాబాద్ బ్రాంచ్ సహకారంతో జోనల్ మేనేజర్ శ్రీకాంత్ గారు, మెప్మా పీడీ హన్మంత్ రెడ్డి గారితో కలిసి సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెప్మా పీడీ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు వచ్చి ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. యూకో బ్యాంక్ జోనల్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, మహిళా సంఘాల రుణాలతో పాటు వ్యాపార రుణాలు, గృహ రుణాలను కూడా మహిళలకు బ్యాంక్ ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా టౌన్ కో ఆర్డినేటర్ సంతోషి మాత, యూకో బ్యాంక్ మేనేజర్ రవి, చీఫ్ మేనేజర్ మనోజ్ కుమార్, మెప్మా ఆర్పీలు, వివిధ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కానుగుల జోగయ్య

**వెల్దండ డిసెంబర్ 18 ( జనం సాక్షి ) :**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన సిమ్మల హంసమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెల్దండ మండల



బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని జోగయ్య మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపీటీసీ చలిచిమల నిరంజన్,మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్,12 వ వార్డు మెంబర్ సిర్పనగండ్ల శేఖర్,జంగిలి ప్రవీణ్,జంగిలి ప్రసాద్,వెంకటేష్,కోట్ల శేఖర్,ఉడుత శేఖర్,కూన భాస్కర్, మావిళ్ళ గణేష్, అనిల్,పిల్లి శ్రీను, మదిరం మల్లేష్,ఈదులపల్లి జగన్,జోగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఘన విజయం

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ డిసెంబర్ 18 జనం సాక్షి:**
హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు తన పక్షాన, ముఖ్యమంత్రి పక్షాన, టీపీసీసీ పక్షాన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.
హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 173 గ్రామ పంచాయతీలు ఉండగా, సైదాపూర్ మండలంలోని రెండు గ్రామాలకు ఎన్నికలు జరగలేదని తెలిపారు. మిగిలిన 171 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. వీటిలో కాంగ్రెస్ పార్టీ స్వయంగా 108 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందగా, 11 మంది ఇండిపెండెంట్లు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని చెప్పారు. దీంతో మొత్తం 171 గ్రామ పంచాయతీల్లో 119 కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు ఉన్నారని వెల్లడించారు. మిగతా గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ 40, బీజేపీ 10, సీపీఐ 2 స్థానాల్లో విజయం సాధించాయని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని, ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆశీర్వాదం ఇచ్చారని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉద్యోగాల భర్తీ వంటి అనేక పథకాలు ప్రజల్లో నమ్మకం కలిగించాయని పేర్కొన్నారు.
హుస్నాబాద్ నియోజకవర్గంలో 80 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైన గ్రామాలకు అభినందనలు తెలిపారు. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రజలకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఎక్కువగా ఉందని, వృద్ధులు కూడా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారని అన్నారు.
నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి కల్పన, వ్యవసాయం, పర్యాటకం సహా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై స్థానికంగా గెలిచిన సర్పంచ్‌లు తమ స్థాయిలో పరిష్కారం చూపాలని సూచించారు.
మండలాల వారీగా గెలుపు వివరాలను ఆయన వెల్లడించారు. హుస్నాబాద్ మండలంలో 17 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ 15 స్థానాల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ రెండు స్థానాలు గెలిచింది. అక్కన్నపేట మండలంలో 38 గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ పార్టీ 29, బీఆర్ఎస్ 7, బీజేపీ 1 స్థానాల్లో గెలిచింది. కోహెడ మండలంలో 27 గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 5, బీజేపీ 4 గెలిచాయి. చిగురుమామిడి మండలంలో 17 గ్రామ పంచాయతీలకు బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 8, బీజేపీ 1 గెలిచాయి. సైదాపూర్ మండలంలో 27 గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 7, బీజేపీ 1 గెలిచాయి. భీమదేవరపల్లి మండలంలో 25 గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 4, బీజేపీ 3 గెలిచాయి. ఎల్కతుర్తి మండలంలో 20 గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 7, సీపీఐ 1 గెలిచాయని తెలిపారు.
గెలిచిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులతో కలిసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.